# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
| prajakshetram.in |


రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459


సంపుటి: 01 | సంచిక: 301 | హైదరాబాద్ | గురువారం | 17-04-2025 | పేజీలు: 08




పర్యావరణ ప్రేమికులు
## సాధించిన విజయం
- సెంట్రల్ వర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు
- సుప్రీం తీర్పుపై కేటీఆర్ హర్షం

02

# సుప్రీంలో సర్కార్‌కు ఎదురుదెబ్బ



- అడవులు లేవని వాదిస్తే..
- అక్కడే జైలు కట్టి అందులోనే వేస్తాం!
- కంచ గచ్చిబౌలిపై సుప్రీం సీరియస్
- రేవంత్ సర్కార్‌పై తీవ్రస్థాయిలో ధ్వజం
- తదుపరి విచారణ మే 15వ తేదీకి వాయిదా

**ప్రజాక్షేత్రం హైదరాబాద్ (ఏప్రిల్ 16):**
కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కోను విధించారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరఫున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం

మిగితా 2లో




సుప్రీం తీర్పు రేవంత్ సర్కార్‌కు
## చెంపపెట్టు
- సెంట్రల్ కమిటీ కళ్లు తెరిపించింది
- విధ్వంసమే విధానంగా నిరంకుశ పాలన
- మాజీ మంత్రి హరీశ్‌రావు

02

## స్మితా సబర్వాల్‌కు షాక్

02



# ఇకపై రైళ్లలోనూ ఏటీఎమ్‌లు

- ప్రయోగాత్మకంగా ప్రారంభం



**ప్రజాక్షేత్రం న్యూఢిల్లీ( ఏప్రిల్ 16):**
ప్రయాణికుల కోసం రైళ్లలోనూ ఎటీఎం సేవలను అందుబాటు లోకి తీసుకొచ్చేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. సెంట్రల్ రైల్వే ప్రయోగాత్మకంగా తొలిసారి ముంబై మన్మాడ్ పంచవటి ఎక్స్‌ప్రెస్ లో ఏటీఎంను ఏర్పాటు చేసింది. పంచవటి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతిరోజూ ముంబై లోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ నుంచి మన్మాడ్ జంక్షన్ వరకు వెళ్తుంది. ఈ రెండింటి మధ్య ప్రయాణం నాలుగున్నర గంటలు పడుతుంది. ఆ మార్గంలో ఈ రైలు చాలా కీలకమైందిగా భావిస్తారు. దీంతో ఈ రైల్లో ప్రయోగాత్మకంగా ఏటీఎం సేవలను రైల్వేశాఖ తీసుకొచ్చింది. ఓ ప్రైవేట్ బ్యాంకుకు చెందిన ఏటీఎమ్‌ను ఏసీ చైర్‌కార్ కోచ్‌లో ఏర్పాటు చేసింది. రైలు కదులుతున్నప్పుడు భద్రత పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండటానికి దీనికి షట్టర్ డోర్‌ను కూడా ఏర్పాటు చేశారు. త్వరలోనే మిగతా రూట్ల రైళ్ళలోనూ ఏటీఎంలు ఏర్పాటు చేస్తారు.


## 1500 ఎకరాల్లో అమరావతి మెగా రైల్వే స్టేషన్

03

## ఆస్తి పంచలేదని తల కొరివి పెట్టని కొడుకు

02

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో
## ఎన్‌కౌంటర్
- మావోయిస్టు అగ్రనేతలు మృతి



02

# తెలంగాణలోని భారీ వర్షాలు

- వాతావరణ శాఖ హెచ్చరిక

**ప్రజాక్షేత్రం హైదరాబాద్( ఏప్రిల్ 16):**
తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మంగళవారం నైరుతి బంగాళఖాతం దాని పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టం 1.5 కి.మీ ఎత్తులో కొనసాగిన ఉపరిత చక్రవాత ఆవర్తనం ఇవాళ బలహీన పడిందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో, మరికొన్ని జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడా వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఇక వచ్చే మూడు రోజుల్లో అక్కడకక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.



ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
17.04.2025
గురువారం | హైదరాబాద్

# పర్యావరణ ప్రేమికులు సాధించిన విజయం

**ప్రజాక్షేత్రం హైదరాబాద్ (ఏప్రిల్ 16):**

కంచ గచ్చిబౌలిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆహ్వానించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను భారత రాష్ట్ర సమితి, హృదయపూర్వకంగా స్వాగతం తెలుపుతుందని కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అయన స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయం అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం ఇదని అన్నారు.

సుప్రీంకోర్టు ఉత్తర్వులు హైదరాబాద్‌తో పాటు తెలంగాణ పర్యావరణ పరిరక్షణకు గొప్ప ఊతం. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు. 400 ఎకరాల కంచ గచ్చిబౌలి అడవిని కాపాడి, హైదరాబాద్ భవిష్యత్తు కోసం నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నది. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ మా పార్టీ వాదనను బలపరుస్తున్నది. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్గా మారాడని విమర్శించారు.







# సుప్రీంలో సర్కార్‌కు ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటివరకు స్టేటస్ కో విధించారు.

# ఇన్ఫినిటీ మాల్లో గేమ్ ఆన్ ప్లే జోన్ ప్రారంభం

- **పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**ప్రజాక్షేత్రం రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 16) :**

వేసవి సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక వినోదాన్ని అందించేందుకు గేమ్ ఆన్ ప్లే జోన్ ను

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఇన్ఫినిటీ మాల్ లో ప్రారంభించడం జరిగిందని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. చిన్నారుల ఆటవిడుపు కోసం విభిన్న రకాల, వినోద భరితాన్ని పంచే ఆటలతో ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ప్లే ఏరియాను ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, నిర్మాత రాక్ లైన్ వెంకటేష్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. చందానగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, తక్కువ ఛార్జీలతో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ప్లే జోన్ ను కొనసాగించాల్సిందిగా నిర్వాహకులను కోరారు. అనంతరం నిర్వాహకులు అభిలాష్, శ్రావ్యలు మాట్లాడుతూ.. చిన్న, పెద్ద వయస్సుతో సంబంధం లేకుండా అందరూ సందడిగా గేమ్స్ ఆడుకునేందుకు వీలుందన్నారు. వర్చువల్ గేమ్స్, బౌలింగ్, సాఫ్ట్ ప్లే, క్రికెట్, హ్యూమన్ క్లా, కార్నివాల్ గేమ్స్, డాషింగ్ కార్స్ గేమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. వీటితో పాటు పుట్టినరోజు వేడుకలు, రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, గేమ్ ఆన్ నిర్వాహకులు, డైరెక్టర్ బాబీ, నటులు సామ్రాట్, రోల్ రైడా, గాయత్రి భార్గవి, జనార్దన్ మహర్షి, తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గడ్ అడవుల్లో ఎన్‌కౌంటర్

ప్రజాక్షేత్రం ఛత్తీస్‌గడ్ ( ఏప్రిల్ 16): ఛత్తీస్‌గడ్ అడవుల్లో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. కొండగావ్‌నారాయణపూర్ సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో భద్రతా సిబ్బంది గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు, భద్రతాబలగాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మరణించారు.ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో రెండు మృతదేహాలు, భారీగా ఆయుధాలను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. మృతులను మావోయిస్టు అగ్రనేతలుగా గుర్తించారు.

# సీఎంఆర్ఎఫ్ లను సద్వినియోగించుకోవాలి

- **పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**ప్రజాక్షేత్రం రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఏప్రిల్ 16) :**



ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రజలు సద్వినియోగించుకోవాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ కాలనీకి చెందిన మడపతి దివ్యకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ ద్వారా రూ.2.75 లక్షలు మంజూరయ్యాయి.ఈ మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా.. సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసానిస్తుందని అన్నారు. ఈ వైద్య చికిత్సకు సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం

- **విజయవంతం చేయాలని కోరిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న**

**ప్రజాక్షేత్రం పాలేరు (ఏప్రిల్ 16)**

పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా జరగబోయే ముఖ్య నాయకుల సన్నాక సమావేశ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా రేపు తిరుమలాయపాలెం మండలం కుక్కిరేణి స్టేజి వద్ద 3 గంటలకు జరగబోయే నాలుగు మండలాల ముఖ్య నాయకుల సన్నాక సమావేశానికి బిఆర్ఎస్ నాయకులు హాజరై సభను విజయవంతం చేయాలని వీరన్న కోరారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాత మధు, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొంటారని ఆయన తెలిపారు.



# ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన కలెక్టర్

**ప్రజాక్షేత్రం హుజురాబాద్ (ఏప్రిల్16) :**

హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో తుమ్మనపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. తూకం యంత్రాలు, తేమ యంత్రాలు పనితీరును పరిశీలించారు. కల్లాల వద్ద సన్నాలు, దొడ్డు రకం ధాన్యాలను వేరు వేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. సేకరించిన వివరాలను, మిల్లింగ్ కు పంపే ధాన్యం వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.


నిర్దిష్ట తేమ శాతానికి రాగానే ధాన్యం కొనుగోలు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కట్టింగు, కోతలు లేకుండా కొనుగోళ్లు జరపాలని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం వచ్చేలా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.

కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలకు వచ్చే మహిళలకు, ఉపాధి హామీ కూలీలకు 'ఆరోగ్య మహిళ' ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మెడికల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, తహసీల్దార్ కనకయ్య, ఎంపిడిఓ సునీత, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈఓ సౌమ్య ఉన్నారు..

# ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**ప్రజాక్షేత్రం పరిగి (ఏప్రిల్ 16):**



ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం పారదర్శకంగా పూర్తి చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం, భూ భారతి పథకం పరిశీలనకు బుధవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డితో కలిసి పరిగి నియోజకవర్గం సుల్తాన్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం పరిగి మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల నుండి పలు విజ్ఞాపనలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిగి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని, సమస్యలన్నింటిని ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మఇండ్ల ను పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులకు కేటాయిస్తామని, పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ఉండేలా చూస్తామని తెలిపారు. ముఖ్యంగా పరిగి నియోజకవర్గ సమస్యలను దశలవారీగా స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు.

# ఆస్తి పంచలేదని తల కొరివి పెట్టని కొడుకు

- **మహబూబ్ నగర్‌లో ఘటన**

**ప్రజాక్షేత్రం మహబూబ్ నగర్(ఏప్రిల్ 16):**

ఆస్తి పంచలేదని తండ్రి మాణిక్య రావుకి తనయుడు కొరివి పెట్టడానికి నిరాకరించాడు. కోటి రూపాయల ఇల్లు, 10 తులాల బంగారం ఇస్తేనే కొరివి పెడతానని తెగేసిచెప్పాడు. దాంతో బంధువులు చిన్న కూతురు తో తలకొరివి పెట్టించి అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా కేంద్రం లోని పద్మావతి కాలనీ లో ఘటన జరిగింది.

# బ్రోకర్ మోసం చేసాడని ఆత్మహత్య

**ప్రజాక్షేత్రం సిద్దిపేట, (ఏప్రిల్16) :**


దుబాయ్ పంపిస్తానని డబ్బులు తీసుకొని మధ్యవర్తి మోసం చేయడంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పోతారం (జె) గ్రామ పంచాయితీ పరిధిలో చోటుచేసుకుంది. గ్రామపంచాయతీ పరిధిలోని తుర్కవానికుంటకు చెందిన బోడ శ్రీనివాస్ రెడ్డి (38) వ్యవసాయ కూలిగా జీవనం సాగిస్తున్నాడు. శ్రీనివాస్ రెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లికి చెందిన ఓ వ్యక్తి దుబాయ్ పంపిస్తానని చెప్పడంతో అతనికి నాలుగు లక్షల రూపాయలు ఇచ్చినట్లు శ్రీనివాస్ రెడ్డి సూసైడ్ నోట్లో రాశాడు. అప్పుడు, ఇప్పుడు అంటూ కాలయాపన చేస్తూ దాటి వేస్తుండడంతో మనస్థాపానికి గురయ్యాడు. తీసుకువచ్చిన అప్పుకు మిత్తి పెరిగిపోవడం, అంతకు ముందు చేసిన ఎనిమిది లక్షల అప్పుకు కూడా మిత్తి పెరగడంతో ఆందోళనకు గురై ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సూసైడ్ నోట్లో తనను మోసం చేసిన వ్యక్తిని వదిలిపెట్టద్దని పోలీసులకు విన్నవించాడు. తన భార్య పిల్లలను బాగా చూసుకోవాలని బామ్మర్దులకు విజ్ఞప్తి చేశాడు.

# సుప్రీం తీర్పు రేవంత్ సర్కార్‌కు చెంపపెట్టు




**ప్రజాక్షేత్రం హైదరాబాద్ (ఏప్రిల్ 16):**

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షితః అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లుగా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.



# స్మితా సబర్వాల్‌కు షాక్

**ప్రజాక్షేత్రం హైదరాబాద్ (ఏప్రిల్ 16):**

తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో నోటీసులు ఇచ్చారు. ఈ నెల 12న స్మితా సబర్వాల్‌కు గచ్చిబౌలి పోలీసులు జారీ చేసినట్లు సమాచారం. ఇన్‌స్టాగ్రామ్‌లో తప్పుడు వీడియోలు ట్యాగ్ చేసినందుకు సీనియర్ ఐఏఎస్ అధికారికి బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 179 కింద ఆమెకు నోటీసులు జారీ చేసినట్లు గచ్చిబౌలి పీఎస్ ఎస్‌హెచ్‌వో మహ్మద్ హబీబుల్లా ఖాన్ తెలిపారు. ఇప్పటికే కంచ గచ్చిభూముల వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసి విచారణకు పిలుస్తున్న పోలీసులు.. తాజాగా స్మితా సబర్వాల్‌కు నోటీసులు జారీ చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా.. మార్చి 31న హాయ్ హైదరాబాద్ అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. ఈ ఫొటో ఫేక్ ఇమేజ్‌గా పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే సెక్షన్ 179 కింద ఆమెకు నోటీసులు జారీ చేశారు.



# ఆ ఊరిలో జనాల వింత ప్రవర్తన ఆ మహమ్మారి వల్లే అంటున్న స్థానికులు!

- కామారెడ్డి జిల్లాలోని మాల్లాపూర్‌లో కల్లు దొరకకపోవడంతో వింతగా ప్రవర్తిస్తున్న స్థానికులు
- ఇటీవల కల్తీ కల్లుతో 68 మందికి అస్వస్థతకు గురి కావడంతో కల్లు దుకాణం మూసివేత

**కామారెడ్డి ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**కామారెడ్డి జిల్లా మాల్లాపూర్‌లో కల్లు దొరకకపోవడంతో స్థానికులు వింతగా ప్రవర్తిస్తున్నారు. ఇటీవల కల్తీ కల్లుతో 68 మంది అస్వస్థతకు గురయిన విషయం తెలిసిందే. దీంతో ఆబ్కారీ శాఖ అధికారులు ఆ కల్లు దుకాణాన్ని మూసివేశారు. కల్లు దుకాణం మూసి ఉంచడంతో జనం సొమ్మసిల్లి పడిపోవడం, మెడ వంకరగా తిప్పి వింతగా ప్రవర్తిస్తున్నారు. కల్తీ కల్లులో అధికంగా అల్ఫోజం కలపడం వల్లనే ఇలా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు**

కల్తీ కల్లు నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మల్లాపూర్ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృత్రిమంగా కల్తీ కల్లు తయారు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**శరీరంలో ఒక్కో భాగంపై ప్రభావం**

కల్తీ కల్లు తయారీలో అల్ప్రాజోలంను మోతాదుకు మించి కలపడంతో దానిని తాగిన వారిలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఎక్కువగా కాలేయం మీద తీవ్ర ప్రభావం పడుతుంది. ఆ తర్వాత శరీరంలో ముఖ్య భాగాలైన కిడ్నీలు క్రమక్రమంగా చెడిపోతాయి. ఆ తర్వాత మెదడుపై ప్రభావం చూపించడంతో ఆలోచనాశక్తి కోల్పోయి విచక్షణ లేకుండా ప్రవర్తించడం మొదలుపెడతారు. కొద్దిరోజుల తర్వాత కనీసం సరిగ్గా నడవలేరు. బాధితులు అనుకున్నప్పుడు కల్తీ కల్లు అందుబాటులో లేకుంటే ఫిట్స్ వచ్చి మూర్ఛకు గురవుతారు. ఇలా ఒక్కొక్కటిగా శరీర భాగాలన్నింటిపై అల్ప్రాజోలం, ఇతర నిషేధిత మత్తు పదార్థాలు వాటి తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి.

**మెల్లగా వ్యసనంగా**

అల్ప్రాజోలం విరివిగా వినియోగించడంతో వ్యక్తిలో గందరగోళ పరిస్థితులు, ఆందోళన పెరిగి తీవ్రమైన మానసిక ఒత్తిడి ఏర్పడవచ్చు. నిద్రలేమి, ఒంటినొప్పులతో బాధపడుతున్న కొంతమంది ఉపశమనం కోసం మొదటగా కల్తీ కల్లు తాగుతున్నారు. తదనంతరం ఆ అలవాటు కాస్త వ్యసనంగా మారుతోంది. అది లేదంటే ఉండలేని విధంగా మారుపోతున్నారు.

# సింగరేణి కొత్త శకానికి నాంది పలికింది

- సింగరేణి సంస్థ ఒడిశాలో బొగ్గు తవ్వకాల ప్రారంభం తెలంగాణకు గర్వకారణం
- సింగరేణి నైనీ గని ప్రారంభం – తెలంగాణకు కొత్త శకం
- ప్రజా ప్రభుత్వ చొరవతో ఇతర రాష్ట్రాల్లో సింగరేణి విస్తరణ : సీఎం రేవంత్ రెడ్డి

**ప్రజాక్షేత్రం హైదరాబాద్ (ఏప్రిల్ 16):**

ఇవాళ్టి ప్రత్యేక ఘట్టంగా సింగరేణి సంస్థ చరిత్రలో మొదటిసారి బయటి రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలు ప్రారంభించటంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. 136 ఏళ్లకు పైగా తెలంగాణ సింగరేణి తన బొగ్గు తవ్వకాలను నిర్వహించి రాష్ట్రానికి వెలుగులు పంచుతుంటే, ఇప్పుడు ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్లో తవ్వకాలు ప్రారంభించడం ద్వారా సింగరేణి సంస్థ భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేస్తుంది అని ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదిక పోస్ట్ చేశారు. ప్రజా ప్రభుత్వ తీసుకున్న ప్రత్యేక చొరవ ద్వారా సింగరేణి సంస్థ మొదటిసారిగా దేశంలోని ఇతర రాష్ట్రంలో బొగ్గు గనిని ప్రారంభించడాన్ని సాధ్యం చేసినట్లు పేర్కొన్నారు. ఇది తెలంగాణ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఒడిశాలోని అంగుల్ జిల్లాలో నైనీ గని ప్రారంభించడం సింగరేణి సంస్థ కొత్త శకానికి నాంది పలుకుతుందని అన్నారు.

నైనీ బొగ్గు గనికి అన్ని అనుమతులు పొందడం, తద్వారా తవ్వకాలు ప్రారంభించడమ అనేది తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణం అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇది సింగరేణి సంస్థ చరిత్రలో ఒక చారిత్రక ఘట్టంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సింగరేణి సంస్థ, తెలంగాణ రాష్ట్రానికి మణిమకుటగా, వెంకలవెయ్యి కార్మిక కుటుంబాలకు జీవనాధారం ఇచ్చే సంస్థగా నిలుస్తూ, వృద్ధి, విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్నది అని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థకు అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్రంలో ఈ విధమైన అనేక ప్రాజెక్టులకు ప్రముఖ మద్దతు అందజేస్తామని ఆయన తెలిపారు.





# ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- విజయసాయిరెడ్డి రాజీనామాతో ఎంపీ సీటు ఖాళీ
- ఈ నెల 22న నోటిఫికేషన్
- మే 9న పోలింగ్

**ప్రజాక్షేత్రం అమరావతి, (ఏప్రిల్16) :**

ఏపీలో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ ఎంపీ స్థానానికి ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 22న నోటిఫికేషన్ జారీ చేస్తారు. 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 30న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. మే 2 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. మే 9న ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లు లెక్కిస్తారు. 13వ తేదీలోపు ఈఎన్నికల ప్రక్రియ పూర్తికానుంది.

# 1500 ఎకరాల్లో అమరావతి మెగా రైల్వే స్టేషన్

- తొలి దశలో రూ.800 కోట్లు ఖర్చు
- మొత్తంగా రూ.2245 కోట్ల అంచనా

**ప్రజాక్షేత్రం విజయవాడ, (ఏప్రిల్ 16)**

దేశంలోనే అతి పెద్ద రైల్వే స్టేషన్ కి అమరావతి కేరాఫ్ అడ్రస్ గా మారబోతోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దక్షిణ భారత దేశంలోనే అత్యంత ముఖ్యమైన స్టేషన్లలో ఒకటిగా మార్చబోతోంది రైల్వే శాఖ. దాదాపు 1500 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మెగా రైల్వే స్టేషన్ ఏర్పాటు కానుంది. నెక్కల్లు పెదపరిమి సమీపంలో ఈ స్టేషన్ ఉంటుంది. మెగా రైల్వే స్టేష్‌తో పాటు..దానికి అనుసంధానంగా రైల్వే లైన్లను నిర్మించేందుకు రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తొలి విడతలో ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతికి రైల్వే లైన్ నిర్మిస్తోంది. మొత్తం 56.53 కి.మీ. రైల్వే లైన్‌లో తొలి దశలో 27 కి.మీ. ఏర్పాటు చేయబోతున్నారు. దాములూరువైకుంఠపురం మధ్య కృష్ణా నదిపై 3.2 కి.మీ. పొడవున రైల్వేబ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేపట్టబోతున్నారు. దీనికోసం తొలి దశలో 800 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా అమరావతి సెంట్రిక్ గా జరిగే రైల్వే పనులకోసం 2245 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. రాబోయే నాలుగేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఉత్తరాదికి, మధ్య భారత దేశానికి, దక్షిణాదికి ఒక వారధిగా అమరావతి రైల్వే స్టేషన్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అమరావతి నుంచి దేశంలోని అన్ని ప్రముఖ నగరాలకు రైల్వే లైన్లు ఉంటాయి.

బెంగళూరు, కోల్ కత, నాగపూర్, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, దేశంలోని ఇతర నగరాలకు సైతం కనెక్టివిటీ పెంచుతారు. ఇక కార్గో టెర్మినల్ మరో ప్రత్యేకత. సరకు రవాణాకోసం రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులైన మచిలీపట్నం పోర్ట్, కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్ట్ లతో అమరావతికి లింక్ ఏర్పాటు చేస్తారు. మల్టీ మోడల్ కమర్షియల్ కార్గో టెర్మినల్ ని ఎన్టీఆర్ జిల్లాలోని పరిటాల వద్ద ఏర్పాటు చేయబోతున్నారు.అమరావతి ప్రాంతంలో ఉన్న అమరలింగేశ్వర స్వామి ఆలయం, ఉండవల్లి కేవ్స్, అమరావతి స్థూపం, ధ్యాన బుద్ధ విగ్రహం.. ఇలా పర్యాటకంగా కూడా అమరావతి అభివృద్ధికి ఈ రైల్వే లైన్లు దోహదపడతాయని అంటున్నారు. అమరావతితోపాటు ఆంధ్రప్రదేశ్ లో 73 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది.అమరావతి నగరానికి రైల్వేలైన్ ను 201718లోనే కేంద్రం మంజూరు చేసింది. కానీ వివిధ కారణాల వల్ల అప్పట్లో అది సాధ్యం కాలేదు. పనులు కూడా ముందుకు కదల్లేదు. వైసీపీ ప్రభుత్వంలో అమరావతి అభివృద్ధి పూర్తిగా మూలన పడింది. తిరిగి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి పనులు చకచకా ముందుకు కదులుతున్నాయి. ఈసారయినా అమరావతిలో శాశ్వత నిర్మాణాలు చేపట్టి, అభివృద్ధి అంటే ఏంటో చూపించి ఎన్నికలకు వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారు. అందుకే ఎన్నికలకు ముందుగానే అమరావతి రైల్వే ప్రాజెక్ట్ ని పూర్తి చేయాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాజధానికి రైల్వే టెర్మినల్ ప్రధాన ఆకర్షణగా మారుతుంది. అమరావతి రైల్వే లైన్ నిర్మాణంపై కేంద్రం కూడా ఉత్సాహంగా ఉంది. ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రి కూడా అమరావతి రైల్వే పురోగతిపై స్పందించారు.






# ప్రభుత్వ పాఠశాలలో పెచ్చులూడి పడిన పైకప్పు.. విద్యార్థినికి తీవ్ర గాయాలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**ప్రభుత్వ పాఠశాల పైకప్పు పెచ్చులూడి 1వ తరగతి విద్యార్థిని గాయాల పాలైన సంఘటన వికారాబాద్ జిల్లా, ధారూర్ మండలం, మున్నూరు సోమారం గ్రామంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే ధారూర్ మండలం, మున్నూరు సోమారం గ్రామంలో అప్పర్ ప్రైమరీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల ఉన్నది. 7వ తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో 83 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 6 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ పాఠశాల 1952, 1953 సంవత్సరంలో ఒక గదితో ప్రారంభమై, 1974లో మరికొన్ని అదనపు గదులతో ప్రైమరీ ఆ తర్వాత అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు పాఠశాలలో కొత్తగా తరగతి గదులు నిర్మించలేదని తెలుస్తుంది. పాఠశాల దాదాపుగా శిథిలావస్థలో కి వెళ్ళింది. ఈమధ్య పాఠశాలకు పెయింట్ వేయడంతో పాటు ఏ ఏసిసి కింద పాఠశాలలో కరెంట్ సౌకర్యం, టాయిలెట్లు, రెండు గదులపై స్లాబ్ లు నిర్మించినట్లు పాఠశాల హెడ్మాస్టర్ సరస్వతి వెల్లడించారు. ఇదిలా ఉంటే బుధవారం ఉదయం 8 గంటలకు ఎప్పటిలాగే విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యారు. ఈ సమయంలో అనుకోకుండా 1వ తరగతి గదిలోని స్లాబ్ లో గల రాడ్డు ఒకటి సన్నగా అవడం తో ఒక్కసారిగా విరిగిపోయింది. పెచ్చులు ఊడి బెంచీలపై పడి అక్కడ నుంచి ఎగిరి విద్యార్థిని శిరీషపై పడడంతో తలపై, చెవి వెనుక భాగంలో, కాళ్లకు తగిలి గాయాలయ్యాయి. సకాలంలో స్పందించిన పాఠశాల హెడ్మాస్టర్ సరస్వతి జిల్లా కేంద్రంలోని శారదా హాస్పిటల్ కి విద్యార్థినిని తీసుకొచ్చి చికిత్స అందించారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి హాస్పిటల్ కి వెళ్లి విద్యార్థినిని పరామర్శించి, డాక్టర్లతో మాట్లాడి చిన్నారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. గాయాలు తప్ప పెద్ద ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉంటే జిల్లాలో దాదాపుగా ప్రభుత్వ పాఠశాల పరిస్థితి మొత్తం ఇలాగే ఉన్నాయని తెలుస్తుంది. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన తరగతి గదుల్లోనే విద్యార్థులకు చదువులు చెప్పడం జరుగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన తరగతి గదుల స్థానంలో కొత్త గదులు నిర్మించి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ పండుగను విజయవంతం చేద్దాం : మాజీ ఉప సర్పంచ్ స్వర్ణలత భాస్కర్

**చేవెళ్ల ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):** వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ పండుగను విజయవంతం చేద్దామని ఈర్లపల్లి మాజీ ఉప సర్పంచ్ స్వర్ణలత భాస్కర్ కోరారు. సభకు ప్రతి ఊరు నుంచి పార్టీ కార్యకర్తలు తరలివచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈనెల 27వ తేదీన వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సందర్భంగా ఈర్లపల్లి బీఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ ఉప సర్పంచ్ స్వర్ణలత భాస్కర్ మాట్లాడుతూ 27వ తేదీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు. ప్రతి గ్రామం నుంచి ఉదయం 7 గంటలకే మహాసభకు బయలుదేరాలన్నారు. మహాసభ తర్వాత పార్టీ అధినేత కేసీఆర్ దిశా నిర్దేశం మేరకు పార్టీ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని ఆయన విమర్శించారు. ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతుందన్నారు. మన రోజులు తప్పనిసరిగా వస్తాయని, అనునిత్యం ప్రజలకు అండగా నిలుస్తూ పోరాటం చేద్దామన్నారు.



# తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన

- కొన్ని ప్రాంతాల్లో గాలులు గంటకు 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని వెల్లడి
- మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు కురువవచ్చునని వెల్లడి
- గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందన్న హైదరాబాద్ వాతావరణ కేంద్రం

**తెలంగాణ బ్యూరో ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం ):**తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ రోజు ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. రాగల మూడు రోజులు అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, సిద్దిపేట, జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబాబాద్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్ తదితర జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.



# శిలాఫలకంలో ప్రోటోకాల్ ఉల్లంఘన!

**తాండూరు ప్రతినిధి ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**

నూతనంగా నిర్మించిన డీసీసీబీ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమం విమర్శలకు దారి తీస్తోంది. యాలాల మండలం లక్ష్మీ నారాయణ పూర్ లో కొత్తగా ఏర్పాటు చేసిన డీసీసీబీ బ్యాంక్ ప్రారంభోత్సవ ప్రోటోకాల్ శిలా పలకలపై వైస్ చైర్మన్ ల పేర్లను ముద్రించకపోవడం నాయకులు అసహనం వ్యక్తం చేశారు. దీంతో బ్యాంకు అధికారులు పేర్లను స్టిక్కర్లతో ముదిరించి శిలాఫలకంపై ఆట్టించటంతో వివాదం సద్దుమణిగింది. వివరాలకు వెళ్తే.. యాలల మండలం లక్ష్మీ నారాయణ పూర్ లో కొత్తగా తీసేది బ్యాంకును ఏర్పాటు చేశారు ఈ బ్యాంకు బుధవారం ప్రారంభోత్సవం ను డీసీసీబీ జిల్లా చైర్మన్ కుల సత్తయ్య, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో ప్రారంభం చేయవలసి ఉండగా అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకంలో బ్యాంకు చైర్మన్లు, డైరెక్టర్ల పేరు ముదిరించిన బ్యాంక్ అధికారులు కొందరి పేర్లు మర్చిపోయారు ముఖ్యంగా నవాంద్గి సహకార సంఘం వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, యాలల్ సహకార సంఘం వైస్ చైర్మన్ రాములు పేర్లు ముద్రించలేరు దీంతో రాములు అధికారులపై మండిపడ్డారు. డైరెక్టర్లు చైర్మన్ ల పేర్లు నమోదు చేసి మా పేర్లు గుర్తుకు రాలేదా అని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వారి పేర్లను స్టిక్కర్ వేయించి అదే శిలాకరకంపై అంటించారు దీంతో కొంత వివాదంసద్దుమణిగింది మరోవైపు అగ్గనూర్ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన బ్యాంకుకు పేరు లక్ష్మీనారాయణ అపూర్ ఉండకుండా అగ్గనూర్ గ్రామ పేరు ఉండాలని యువకులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు దీంతో ఓచర్లో ముద్రించే విధ్దంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆ యువకులు కూడా శాంతించారు. డీసీసీబీ బ్యాంక్ ప్రారంభోత్సవానికి మహేందర్ రెడ్డికి కనీస సమాచారం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి డీసీసీబీ బ్యాంక్ ప్రారంభోత్సవానికి అధికారులు కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని మహేందర్ రెడ్డి వర్గీయులు ఆవేదన వ్యక్తం చేశారు. మహేందర్ రెడ్డి కూడా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ మొత్తం వ్యవహారాన్ని తాండూరు ప్రజలు గమనిస్తున్నారని ఆయన వర్గీయులు కొందరు వ్యాఖ్యానించారు. మహేందర్ రెడ్డి కి అప్పగించిన బాధ్యతల్ని తాను సక్రమంగా నిర్వహిస్తున్నారని ఆయన వర్గీయులు అసంతృప్తితో స్పష్టం చేశారు.






# జర్నలిస్టులు సహకారం మరువలేనిది.

**సహకారంతోనే సమస్యలు పరిష్కారం**
**నిస్వార్ధ సేవలకు ప్రతి రూపం:గంట్ల**

**సీతంపేట,ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**రాష్ట్రము లో జర్నలిస్టుల సంక్షేమానికి తాను నిరంతరం తన వంతుగా కృషి చేయడం జరుగుతుందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, నేవల్ డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీను బాబు అన్నారు.ద్వారకా నగర్ పౌర గ్రంథాలయం లో గంట్ల శ్రీనుబాబు పుట్టినరోజు వేడుకలను ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తాను జర్నలిస్టుగా కేరీర్ ప్రారంభించి 28 ఏళ్లు పూర్తి చేసుకున్నానని అయితే ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎంతోమంది జర్నలిస్టులు తనకు మరువలేని సహకారం అందించారన్నారు. సమాజంలో అందరూ బాగుండాలి అనే లక్ష్యంతో ముందుకు సాగే తాను అందులో జర్నలిస్టులు సంక్షేమము కోసమే ఎక్కువ గా ఆలోచించడం జరుగుతుందన్నారు.తన పరిధి మేరకు ఇతరులకు ఎంతో కొంత సహాయం చేయడం క్రమేపి అలవాటుగా మారింద న్నారు.సాయంచేసే విషయం లో కుల మతాలకు, పదవులకు,యూనియన్లకు సంబంధం లేదని చెప్పుకొచ్చారు.భవిష్యత్ లో కూడా అదే రీతిన తన సేవలు కొనసాగించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ కొండ రాజీవ్ గాంధీ,నావెల్ డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి,కార్యదర్శి విజనగిరి భాస్కరరావు, సీనియర్ పాత్రికేయులు తదితరులు మాట్లాడుతూ నిస్వార్ధ సేవలకు ప్రతిరూపంగా శ్రీనుబాబుని వీరంతా అభివర్ణించారు.డాక్ యార్డ్ సామాజిక భవనంలో ఒక అంతస్తు నిర్మించి ఉద్యోగులు కు ఇవ్వడం ఆయన సేవలకు నిదర్శనమన్నారు.అలాగే కరోనా లో సైతం సుమారు 26 లక్షలు వెచ్చించి జర్నలిస్టులకు,నిరుపేద లకు, అనాధ ఆశ్రమంలకు నిత్యవసర వస్తువులు, ఇతర ఆహోర సామాగ్రి అందజేయడం కూడా అభినందనీయమన్నారు. అలాగే పలు ఆలయాల కు ఎన్నో రూపాల్లో విరాళాలు అందించారన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ కార్యదర్శి జి శ్రీనివాసరావు,బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు,కార్యదర్శి కింతాడ మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి లు జగన్ మోహన్, కె. శ్రీనివాస్ రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ దవళేశ్వరపు రవి కుమార్, ఉపాధ్యక్షులు బండారు శివ ప్రసాద్,రామ కృష్ణ, కృష్ణ మూర్తి నాయుడు, శేషు, కడలి ప్రసాద్,రంగ సీనియర్ పాత్రికేయులు ఆర్. నాగరాజు పట్నాయక్, కిల్లి ప్రకాష్ రావు, మళ్ల దేవ త్రినాద్,సమాచార్ శర్మ,ఇస్మాయిల్, రాజశేఖర్, రమేష్,బొబ్బర ప్రసాద్ గాజుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇల్లు, ఇంటి స్థలం ఇవ్వండి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ డిమాండ్
- వందలాది మందితో ఛలో జివిఎంసి కార్యక్రమం



**విశాఖపట్నం,ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**విశాఖపట్నంలో దశాబ్ధాల తరబడి సొంతిల్లు లేని పేదలకు ఇల్లు లేదా రెండు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పేదలకు ఇల్లు, ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం వందలాదిమందితో ఆర్టీసి కాంప్లెక్స్ గురజాడ జంక్షన్ నుండి ఆశీలమెట్ట మీదుగా జివిఎంసి ప్రధాన కార్యాలయంకు ప్రదర్శన నిర్వహించారు.అనంతరం పార్టీ 78వవార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు అధ్యక్షతన జరిగిన సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదలకు ఇళ్ళ స్థలం లేక అద్దెలు కట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పాలకులకు ఏమాత్రం పట్టడం లేదన్నారు. గత 15ఏళ్ళు ఇల్లులేని లబ్ధిదారులను గుర్తించినప్పటికీ నేటికీ సొంతింటికి నోచుకోలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో టిడ్కో ఇళ్ళు, గత ప్రభుత్వం వైఎస్ఆర్ జగనన్న కాలనీల పేరుతో ఇళ్ళు నిర్మించి ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటించాయి. కొంతమంది లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేసారు. ఇందలో అనేకమంది అప్పులుజేసి డిడిలు కట్టించారు.కానీ ఇవ్వ మాత్రం అందజేయలేదని మండిపడ్డారు. నేడు మున్సిపల్ ఆఫీస్ వద్దకు దరఖాస్తు ఇవ్వడానికి ప్రజానీకం వచ్చినా ఆఫీస్‌లో కమీషనర్‌గాని,మేయర్ గాని లేకపోవడాన్ని తప్పుపట్టారు. రాష్ట్రానికి అతి పెద్ద కార్పొరేషన్‌లో కమీషనర్‌ను గత నాలుగునెలలుగా నియమించకుండా ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. మేయర్ పదవి కాపాడుకోవడం కోసం టిడిపి కూటమి కార్పొరేటర్లు,వైసిపి కార్పొరేటర్లంతా విదేశీ యాత్రలు పోయి ప్రజా సమస్యలను గాలికొదేలియడాన్ని తీవ్రంగా ఖండించారు.నేడు విశాఖలో ప్రజలకు అందుబాటులో ఉండే కార్పొరేటర్లు ఇద్దరే కనపడుతున్నారని అది సిపిఎం,సిపిఐ కార్పొరేటర్లని గుర్తుచేసారు.తక్షణమే పేదల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం,జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడులు మాట్లాడుతూ విశాఖనగరానికి ఉపాధి కోసం ఇతర జిల్లాలు, విశాఖ గ్రామీణ ప్రాంతాల నుండి వలస వచ్చి దశాబ్ధాలుగా విశాఖలో కుటుంబాలతో నివశిస్తూ సొంతింటికోసం పేదలు ఎదురుచూస్తున్నారన్నారు. టిడ్కో, జగనన్న కాలనీల ఇళ్ళ నిర్మాణం వెంటనే పూర్తిచేయాలని, నిర్మాణం పూర్తయినవి లబ్ధిదారులకు వెంటనే అందజేయాలన్నారు. పేదల ఉపాధికి అందుబాటులో స్థానికంగానే ఇల్లు, స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేసారు.అర్హులైన పేదలందర్నీ లబ్ధిదారుల జాబితాలో చేర్చి 2సెంట్లు స్థలం కేటాయించాలన్నారు. ప్రభుత్వం నిర్మించిన గృహ సముదాయాలు,కొండవాలు ప్రాంతాలు ,మురికివాడల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు వాంబే, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం., ఇందిరమ్మ ఇళ్ళ రిపేర్లుకు పూనుకోవాలన్నారు. ఇంటి స్థలం ఉండి నిర్మాణానికి 5లక్షలు గ్రాంటుగా సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, బి.జగన్,పి.మణి,జోన్ కార్యదర్శులు ఆర్.ఎస్.ఎన్.మూర్తి, వి.కృష్ణారావు, ఎం.సుబ్బారావు,బొట్టా ఈశ్వరమ్మ,పి.పైడిరాజు, ఎం.రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు డి.అప్పలరాజు, వి.నరేంద్ర కుమార్,బి.రమణి, బి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించిన సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థి.

**జమ్మికుంట,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం):**జమ్మికుంటలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జోయల్ మెక్ కు ఈ అరుదైన గౌరవం గిన్నిస్ బుక్ లో దక్కింది. వివరాలలోకి వెళితే డిసెంబర్ 1,2024 సంవత్సరంలో నిర్వహించిన పియానో వాయించడంలో పోటీల్లో పాల్గొనడం జరిగింది. ప్రపంచ స్థాయిలో మ్యూజిక్ ప్రదర్శనలు ఇతనికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించుకున్నారు.కీబోర్డ్ యొక్క సంగీత కళాకారుల బృందం గంటలో 1046 వీడియోలు అప్లోడ్ చేశారు. ప్రపంచ రికార్డు సాధించిన ఈ బృందంలో జోయల్ మెక్ కూడా ఉన్నారు .ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ సునీల్ కుమార్ మాట్లాడుతూ పట్టుదలతో,కృషితో ఇటువంటివి సాధించవచ్చని చెప్పారు.జోయల్ మేక్ మాట్లాడుతూ పియానో వాయించడంలో ఎంతో కృషితో, పట్టుదలతో అలాగే మా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సహకారంతో ఇది సాధించానని తెలియజేశారు.





# డ్రైవర్ తప్పిధంతో విశ్వతేజ స్కూల్ బస్సు బోల్తా

**తెడ్లం శివారులో**
**చోటు చేసుకున్న సంఘటన**

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం):**కామవరపుకోట నుండి చింతలపూడి రోడ్డు లో వెళ్లే స్కూల్ బస్సుల వేగానకి హద్దు అదుపు లేదు. ఫిట్ నెస్ సరిగ్గ లేని స్కూల్ బస్సు లు నడుపుతున్న స్కూల్ యాజమాన్యం పైన అధికారులు చర్యలు తీసుకోవాకానీ విద్యార్థులు తల్లి తండ్రులు కోరుతున్నారు.ఈరోజు బోల్తా పడిన బస్సు స్టీరింగ్ ఉదయం స్కూల్ నుండి బయలుదేరినప్పుడే పని చేయలేదు అని సమాచారం.ప్రమాదం జరిగినప్పుడు దాదాపుగా 20 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం.స్వల్ప గాయలతో బయటపడిన బస్సు లో వున్న 20 మంది విద్యార్థులు పిల్లలు ఫీజు లు ప్రతీ సంవత్సరం పెంచినట్లు స్కూల్ బస్సు ల నాణ్యత కూడా పెంచాలని స్థానికులు కోరుకుంటున్నారు. కామవరపుకోట,చింతలపూడి రోడ్డు లో వెళ్తున్న స్కూల్ బస్సు లను నెలకి ఒకసారి అయినా చెక్ చేయాలనీ ప్రజలు విన్నవించుకుంటున్నారు.

# గ్యాస్ సబ్సిడీ వెంటనే విడుదల చేయాలి.

**సివిల్ సప్లై ,ఫుడ్ ఇన్ స్పెక్టర్**
**అధికారులు తనిఖీలు చేయాలి.**



**బెల్లంపల్లి, ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**వంట గ్యాస్ సబ్సిడీ వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ తాండూర్ మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ బుధవారం తాండూర్ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ ఎమ్మార్వో ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సబ్సిడీ రూపంలో వంట గ్యాస్ ను అందజేస్తుందని అన్నారు. పంట గ్యాస్ సిలిండర్ ధర 927 రూపాయలు ఉండగా అందులో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ 327 రూపాయలు గ్యాస్ వినియోగదారుడి అకౌంట్ లోకి రావాల్సి ఉండగా ప్రతినెల రావడం లేదని అన్నారు. సుమారుగా గత ఆరు నెలల నుండి సబ్సిడీ రాకపోవడంతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు మరియు ఆర్థిక స్తోమత లేని వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే వంట గ్యాస్ సిలిండర్లు బ్లాక్ లో ఎక్కువ ధరలకు అమ్మకుండా ఇతర వ్యాపార సముదాయాలకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సివిల్ సప్లై, ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు నేటి వరకు మండలంలో తనిఖీలు చేసిన దాఖలాలు లేవు ఎక్కడ కేసులు నమోదు చేసిన ఆనవాళ్లు లేవని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వీరి తనిఖీల వార్తలు ఎప్పుడు వినలేదని అన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కి నివేదించాలని తాండూర్ తాసిల్దార్ ని కోరడమైనదని దాసరి శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు.


# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**వలిగొండ,ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెర్ల శీను అనారోగ్యంతో మృతి చెందాడు.నిరుపేద కుటుంబానికి చెందిన సీను మరణించడం చాలా బాధాకరమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కల మాధవరెడ్డి తెలిపారు.రూ.10 వేలుపైల శేఖర్ రెడ్డి,రూ.5 వేలు గోలిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,కంచి రాములు, 5వేల రూపాయలు,బుగ్గ మనోజ్ కుమార్,రూ.5వేలు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు రాబడుత:ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం):**ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని రహదారుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేంద్రం నుంచి రాబడతానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.దెందులూరు మండలం సోమవరప్పాడులో రూ.74 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డు,సిమెంటు రోడ్డును, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ప్రారంభించారు.అంతకు ముందు సోమవరప్పాడు ప్రధాన కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి,దివంగత నందమూరి తారకరామారావు విగ్రహానికి ఎంపీ మహేష్ కుమార్,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.తమ గ్రామంలో రహదారి అభివృద్ధికి కృషి చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు సోమవారప్పాడు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎంపీ మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై పూలవర్షం కురిపించి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం పెదవేగి మండలం గోపన్నపాలెం నుండి రామసింగవరం వరకు రూ.3 కోట్లతో నిర్మిస్తున్న రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం పరిధిలోని సమస్యలను తాను,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి అంటేనే ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అని, ప్రజలకు తన వంతు సేవలు అందిస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని విస్మరించడంతో ఐదేళ్లపాటు ప్రజలు నరకం చవి చూశారని ఎంపీ తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల అభివృద్ధిపై దృష్టి పెట్టిందని,ఫలితంగానే పల్లెల నుంచి పట్టణాల వరకు రహదారులు నూతన శోభను సంతరించుకుంటున్నాయని ఎంపీ వెల్లడించారు.మిగిలిన రహదారులను కూడా రానున్న రోజుల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ సోమవరప్పాడు రహదారిని రూ.74 లక్షలతో అభివృద్ధి చేయటం జరిగిందని, అలాగే గోపన్నపాలెం నుంచి రామసింగవరం వరకు రూ.3 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత,నాయకులు, ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరు పాల్గొన్నారు.



# చింతలపూడి లో జాబ్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం):**చింతలపూడి పట్టణంలోని డిగ్రీ కాలేజీ లో కళాశాల యాజమాన్యం, శాసన సభ్యులు రోషన్ కుమార్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ప్రారంభించారు. ఈ జాబ్ మేళా కు నిరుద్యోగ యువత కు అవకాశం కల్పించడానికి సుమారు 11 కంపెనీ సీఈఓలు హాజరైయ్యారు.నిరుద్యోగ యువత సుమారు 400 మంది కి పైగా హాజరైయ్యారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడు తూ నిరుద్యోగ యువత అందరికి ఇంటర్వ్యూ లు నిర్వహించి అర్హులైన అందరికి సుమారు 200 మందికి ఉద్యోగ కల్పనా దిశగా ముందుకెళ్తున్నామని ఈరోజు ఇంతమంది ఇక్కడకు రావడానికి ముఖ్య కారకులు శాసన సభ్యులు రోషన్ కుమార్ సహకారం ఎంతగానో ఉందని తెలిపారు.శాసన సభ్యులు మాట్లాడుతూ.. ఇంతకుముందు తన ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించి 42 మందికి జాబ్ లెటర్స్ ఇచ్చామని, ముఖ్యమంత్రి చేపట్టిన P4 కార్యక్రమం లక్ష్యాదిశగా ముందుకెళ్తున్నామని తెలియజేసారు. సెలెక్ట్ అయినా వారికీ జాబ్ లెటర్స్ అందించారు. అనంతరం కాలేజీ యాజమాన్యం శాసన సభ్యుల వారిని ఘనంగా సన్మానించారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**జమ్మికుంట,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం):**

కరీంనగర్./ జిల్లా,వీణవంక మండల పరిధిలోని మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన నిరుపేద యక్షగాన కళాకారుడు కర్రె నర్సయ్య గత తొమ్మిది రోజుల క్రితం మృతి చెందారు.ఈ విషయాన్ని గమనించిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు సోషల్ మీడియా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా దాతల సహాయం కోరగా స్పందించిన దాతలు రూ.20 వేలు వరకు ఫోన్ పే గూగుల్ పే ద్వారా ఆర్థిక సహకారం అందించినారు.రూ.20వేల అమ్మ ఫౌండేషన్ వారు 50 కిలోల బియ్యం ఈరోజు మృతుడి కుటుంబానికి వారి కుమారులు కర్రె శ్రీనివాస్,కర్రె శ్రీకాంత్ లకు అందజేసి ప్రగాఢమైన సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ మేము ప్రింట్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా ద్వారా ఎప్పుడు సహాయం కోరిన స్పందించి ఆర్థిక సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి మేము చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రపంచానికి తెలియజేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న, ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, అధ్యక్షులు కొలిపాక రామస్వామి,సలహాదారుడు లోకిని శ్రీనివాస్,సభ్యులు కెమెరామెన్ గంథం సుమన్, దూలం సురేష్ గౌడ్,కర్రె సతీష్ యాదవ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

**చౌటుప్పల్,ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**

చౌటుప్పల్ మండల పరిధిలోని ఎస్ లింగోటం,నేలపట్ల,మందోళ గూడెం,మల్కాపురం, అల్లాపురం,ఎనగంటి తండా గ్రామాల్లో లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోడు కేంద్రాలను చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ చింతల దామోదర్ రెడ్డి,ఎమ్మార్వో హరికృష్ణ,ఏఈఓ నాగరాజు, ఏసీ నాయక్,ఉప్పు భద్రయ్య చెన్నగోని అంజయ్య గౌడ్, వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు,ఢిల్లీ చంద్రకళ, చప్పిడి సంజీవరెడ్డి,ఎండి గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్,బోయ వెంకట్,నాయకులు కాసర్ల, శ్రీనివాస్ రెడ్డి,పాశం సంజయ్ బాబు,అర్ధ వెంకట్ రెడ్డి, గోపబోయిన మహేష్ యాదవ్,తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## చింతలపూడి ఏరియా హాస్పిటల్ కి రూ.10 లక్షల విలువైన వైద్య సామాగ్రి అందజేత

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం ):**చింతలపూడి పట్టణంలోని ఏరియా హాస్పిటల్ లోఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ మరియు ఎంపీ పుట్టా మహేష్ కృషి ద్వారా చింతలపూడి ఏరియా హాస్పిటల్ కి 10 లక్షల రూపాయల విలువైన వైద్య సామగ్రి పరికరాలు రావడం జరిగింది.ఈ సామాగ్రిని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కలిసి హాస్పిటల్ సూపరింటెండెంట్ అందజేశారు,ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోడౌన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**ఖమ్మం,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం):** సూర్యాపేట జిల్లా,కోదాడ లోని గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను రిజిస్టర్ లను,వేబ్రిడ్జి ను పరిశీలించారు.అలాగే కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే అంశంపై కూడా ఆయన సందర్భంగా ఆరా తీశారు.గోదాముల్లో మిల్లర్లు అప్పగిస్తున్న సన్న బియ్యాన్ని నిల్వ చేస్తున్న సన్న బియ్యాన్ని పరిశీలించారు.హామాలీల సమస్యలను తెలుసుకున్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్ దేవా సింగ్, ఎంపీడీవో రామకృష్ణ శర్మ, ఏపీఎం వెంకటేష్

**నాంపల్లి,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం):**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ దేవా సింగ్ అన్నారు. మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలో మండల సమైక్య ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తులను నమ్మకుండా ప్రభుత్వం అందించే మద్దతు ధర ధాన్యం కొనుగోలు కేంద్రంలోని లభిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ శర్మ,ఏవో శివ కుమార్,ఎపిఎం వినోద్,మండల సమైక్య అధ్యక్షురాలు కమిటీ నెంబర్స్ ఇందిర వెంకటమ్మ భవాని, ఏఈఓ జగన్ సీ సి లు మసన సత్యనారాయణ,శ్రీశైలం, నాగమ్మ రైతులు దశరథ వెంకటయ్య సైదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.




## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం):**ఇల్లంతకుంట మండలంలోని గ్రామాల్లో రైతులు పండించిన అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతి గింజను కొనుగోలు చేయాలి రైతు ఉత్పత్తులను పూర్తిగా కొనుగోలు చేయాలని అన్నారు. బోనస్‌లో ఆచరణలో నిర్లక్ష్యం ఎన్నికల హామీ ప్రకారం అన్ని వడ్లకు బోనస్ ఇవ్వాలని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం కొన్ని రకాల సన్నం వడ్లకే పరిమితమైంది అన్నారు.నీటి ఎద్దడి నియోజకవర్గంలోని చివరి ఆయకట్ట వరకు నీళ్లు అందాలని అసెంబ్లీలోనే కోరినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల వరుసగా నీళ్లు ఇవ్వడం లేదు అన్నారు.రైతుల పొలాలను ఎండబెట్టిన ఘనత కాంగ్రెస్‌దే రేవంత్ రెడ్డి పాలనలో వ్యవసాయానికి నీరు, కరెంట్ సరఫరా లేకపోవడం వల్ల రైతులుఇబ్బందులుపడుతున్నారని అన్నారుకేసీఆర్ పాలనలో గౌరవమైన వ్యవసాయంగత 10 ఏళ్లలో ప్రతి గ్రామానికి నీరు,24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించిందని అన్నారు7.4.5 లక్షల కోట్లు రైతులకు ఖర్చు చేసిన కేసీఆర్.రైతుబంధుకు రూ.73 వేల కోట్లురుణ మాఫీకి రూ.29 వేల కోట్లువిద్యుత్ సబ్సిడీకి రూ.65 వేల కోట్లువిద్యుత్ ఏర్పాటుకు రూ.32 వేల కోట్లు మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులకు రూ.2.71 లక్షల కోట్లుధాన్య ఉత్పత్తిలో తెలంగాణ టాప్ 68 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 2.68 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తికి కేసీఆర్ హయాంలో పెరిగిందిమిల్లర్ల వేధింపులు సహించం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారుకాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలవాలి ఇప్పటికైనా ప్రభుత్వం జాగృతమై, రైతులను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేష్ మాజీ జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ,రైతులు తదితరులు పాల్గొన్నారు.







# తీసుకున్న ప్లాన్ ఒకటి కడుతున్నది మరోకటి

- **ప్లాన్ కి విరుద్ధంగా నిర్మాణం.**
- **మామూలు మత్తులో టౌన్ ప్లానింగ్**

**విశాఖపట్నం,ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**జీవీఎంసీ నుంచి తీసుకున్న ప్లాన్ ఒకటి, నిర్మాణం చేస్తున్నది మరొకటి జరుగుతుంది.జీవీఎంసీ జోన్ 5 పరిధిలోని డిమార్ట్ వెనుక నిర్మిస్తున్న భవనంలో ఫ్లోర్ కు ఒక యూనిట్ మాత్రమే పర్మిషన్ తీసుకొని, ప్లాన్ కి విరుద్ధంగా బిల్డర్ ఫ్లోర్ కు మూడు ఫ్లాట్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. పైగా ఒక్కొక్క ఫ్లాటు కు మూడు బెడ్ రూమ్ లు చొప్పున నిర్మిస్తున్నారు.ప్లానుకి పూర్తిగా విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్న,స్థానిక సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులు బిల్డర్ తో కుమ్మక్కై నిర్మాణం చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మిస్తున్న భవనంలో సైడ్ స్టెర్ కేసుకు,సెంట్రల్ స్టేర్ కేస్ కు జీవీఎంసీ నుంచి పర్మిషన్ లేదు.ఇచ్చిన ప్లాను కు విరుద్ధంగా బిల్డర్ తనకు లాభ సాటిగా ఉండేలా నిర్మాణపు పనులు చేపట్టాడు.విషయం స్థానిక సచివాలయం సిబ్బందికి తెలిసిన వారు ఈ విషయంలో జోక్యం చేసుకోవడం లేదు.కారణం బిల్డర్ నుంచి వీరికి కొంత మొత్తం సమర్పించినట్లుగా తెలుస్తోంది.ఇదే రీతిన వార్డు టి పి ఓ కు జోనల్ ఏసీపీకి కూడా బిల్డర్ ఇచ్చినట్లుగా స్థానికంగా ఆరోపణలు వినబడుతున్నాయి.ఈ నేపథ్యంలోనే బిల్డర్ తనకు నచ్చిన విధంగా భవన నిర్మాణం చేపట్టాడు.ఈ భవనం విషయంలో స్థానికంగా కొంతమంది జోనల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కారణం బిల్డర్ తో లాలూచీ పడ్డమే కారణమని తెలుస్తుంది. ప్రస్తుతం నిర్మిస్తున్న భవన విషయంలో అధి కారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ప్లాన్ కు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణంపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### వచ్చామా తిన్నామా పోయామా హుజురాబాద్ లేబర్ ఆఫీస్ పరిస్థితి

**మ్యాకమల్ల అశోక్**

**జమ్మికుంట,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం ):**హుజురాబాద్ లేబర్ ఆఫీసులో పనిచేసే ఆఫీసర్లు సుమారు 11 గంటలకు వస్తున్నారని మ్యకమల్ల అశోక్ ఆరోపించారు.ఒంటి గంటకే అన్నం తినాలని సెటర్ వేసుకుంటున్నారన్నారు. మూడు గంటలకు అలా తెరిచినట్లు,తెరిచి నాలుగు కాకముందే ఆఫీస్ మూసి తాళాలు వేసి వెళ్ళిపోతున్నారని తెలిపారు. లేబర్ ఆఫీస్ కి వచ్చిన ప్రజలు ఏమో చెట్ల కింద ఎండకు చాలా అవస్థలు పడుతూన్నారన్నారు,వాళ్ళ సమస్యలకు సమాధానాలు చెప్పే వారు ఎవరూ లేకుండా ఏం చేయాల తెలియని స్థితిలో కార్మికులు బాధితులు, ఉంటున్నారన్నారు. హుజురాబాద్ లేబర్ ఆఫీస్ చుట్టూ,చాలా రోజుల నుండి తిరుగుతూ,నిరుత్సాహం చెందుతున్నారన్నారు.ఈ సమస్యను సంబంధిత అధికారులు జిల్లా అధికారులు,తక్షణమే దీనిమీద చర్య తీసుకొని ప్రజల సమస్యలను అతి త్వరలో తీర్చాలని కోరుతూన్నారు. లేబర్ సమస్యలను పట్టించుకునే వారు లేరా,అనే బాధతో కుమిలిపోతున్నారన్నారు. హుజురాబాద్ లేబర్ ఆఫీస్ లోని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని ఈ అధికారులను వారు సమయపాలన పాటించకపోవడం తో పాటు వచ్చిన వారిపై సమాధానాలు చెప్పలేక దురుసుగా ప్రవర్తించడం చాలా బాధాకరం అని మండిపడ్డారు. ఆఫీస్ సెటర్ కింది కి వేసుకొని నిద్రించడం జరుగుతుంది, అన్నారు.కావున మా సమస్యలను పై అధికారులు పట్టించుకోని,విరిపై తక్షణ చర్యలు తీసుకొని,ప్రజలకు మేలు చేయాలని అశోక్ కోరారు.



## లింగరాజు పల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం .

**వలిగొండ,ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**

వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ గోదా ధనమ్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రతి ఒక్కరు అంగన్వాడి టీచర్లు అందించే సూచనలు సలహాలు కచ్చితంగా పాటించాలని ఆమె కోరారు. అదేవిధంగా గర్భిణీ సమయంలో ఏ ఎన్సి పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు అదేవిధంగా ఐరన్ కాలుష్యం సంబంధించిన ట్యాబ్లెట్లు కచ్చితంగా వాడాలని ధనమ్మ కోరారు ఇంకా పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ టీచర్,ఆయా గ్రామాల టీచర్లు పాల్గొన్నారు.



## దళితులకు ఇచ్చిన హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారు:టిడిపి నేతలు

**ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం**

**విశాఖపట్నం,ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయకుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరు గోవింద్ అన్నారు.బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు దళితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణలో గ్రూప్ 1 లో 12 ఉప కులాలు ,గ్రూప్ 2 లో 18 ఉపకులాలు,గ్రూప్ 3 లో 29 ఉపకులాలు ఉన్నాయి అని తెలిపారు.అందరికి సమన్యాయం జరగాలని ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణ చేశారు.ప్రతి ఒక్క మనిషికి విద్య చాలా అవసరం విద్య ఉంటే దేన్నైనా సాధించవచ్చును అని పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వం దళితులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.సమావేశంలో విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పి జయరాజ్ జాన్,విశాఖ పార్లమెంట్ కార్యదర్శి బంగారు రవి శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి.

- **కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి**
- **సీరియల్ నెంబర్ ప్రకారం రైతుల దగ్గర నుంచి పంట కొనుగోలు చేయాలి.**
- **ధాన్యం తరలింపు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే పంపాలి**
- **24 గంటల్లో ధాన్యం తరలింపు జరిగేలా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలి**
- **సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు తనిఖీ**
- **పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం ):**కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని, నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడే ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, డిప్యూటీ తాహసిల్దార్ మహేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా ఉంటాం..!

**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం ):**సుల్తానాబాద్ మున్సిపాలిటీ కి చెందిన బత్తిని మహేష్ గౌడ్ అనే నిరుపేద కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అంతటి సాగర్ బాబు తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మహేష్ గౌడ్ కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతన్నల కోసం చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించిన చండూరు రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మా వెంకన్న.

**చండూర్, ఏప్రిల్16( ప్రజాక్షేత్రం):**చండూరు మండలంలోని కస్తాల,గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో టి ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని కస్తాల గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, చండూరు రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మా వెంకన్న చేతుల మీదగా ప్రారంభించడమైనది.ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్,చండూరు రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మా వెంకన్న మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో చల్లని త్రాగు నీరుతో చలి వేంద్ర అందుబాటులో ఉంటుంది అని వారు తెలిపారు.మా ఎఫ్ ఎస్ సి ఎస్ కొనుగోలు కేంద్రాల్లో చలివేంద్ర ఏర్పాటు చేసిన టి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమం అనంతరం డిసిసిబి జిల్లా డైరెక్టర్, చండూరు రైతు సేవా చైర్మన్ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ నివాస్,డైరెక్టర్ కట్ట బిక్షం,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు శ్రీ పాల్వాయి అమరేందర్ రెడ్డి,లక్ష్మీ, భూతరాజు ఫణి,ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి వెంకట్ రెడ్డి,పిన్నింటి నరేందర్ రెడ్డి,నకిరేకంటి లింగ స్వామి గౌడ్,భూతరాజు,శ్రీహరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేయాలి:సిపిఎం పార్టీ

**గట్టుప్పల మండల కేంద్రంలో సిపిఎం గట్టుప్పల్ మండల కమిటీ సమావేశం**

**గట్టుపల్,ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**గట్టుప్పల మండల కేంద్రంలో సిపిఎం గట్టుప్పల్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.చాపల మారయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగాహాజరైన సిపిఎం పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు బండ శ్రీశైలం మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్ గ్యారంటీ లు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కరెంటు సరిగా లేక పండించిన వరి పంటలు పూర్తిగా ఎండిపోవడం జరుగుతుందన్నారు. ఎండిపోయిన ప్రతి ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలి అని అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, సిపిఎం సీనియర్ నాయకులు చాపల మారయ్య,పార్టీ మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్,పగిళ్ల శ్రీనివాస్,అచ్చిని శ్రీనివాస్, బొటశివకుమార్,రావుల నరసింహ,కర్నాటి వెంకటేశం, ఖమ్మం రాములు,పెదగాని నరసింహ,వల్లూరి శ్రీశైలం, పరసగోని యాదగిరి,ఖమ్మం రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రీల్స్ కోసం రిస్క్..

## గంగా నదిలో కొట్టుకుపోయిన యువతి

**ప్రజాక్షేత్రం డెస్క్:**

రీల్స్, సెల్ఫీల పిచ్చితో యువత ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. సోషల్ మీడియాలో ఫేమస్ అవ్వడం కోసం తరుచు ఎక్కడో ఒక చోట రీల్స్ కోసమో..సెల్ఫీల కోసమో లేక లైక్ ల కోసం సాహసోపేత పనులు చేసి యువతీ యువకులు ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. సరిగ్గా అలాంటి ఘటనే ఓ యువతి ప్రాణాలు తీసింది. ఓ యువతి గంగా నదిలో రీల్ చేసేందుకు యత్నించి ఆ ప్రవాహంలో కొట్టుకుపోయింది. యూపీ ఉత్తరకాశీలో మణికర్ణిక ఘాట్ వద్ద ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రీల్ చేసే ప్రయత్నంతో నదిలో కొట్టుకపోయి గల్లంతైన యువతి ఆచూకీ కోసం పోలీసులు, గజ ఈతగాళ్లు గాలిస్తున్నారు. ఇకపోతే మరో యువతి కూడా సోషల్ మీడియా ద్వారా మరింత గుర్తింపు తెచ్చుకునే క్రమంలో రైలు పక్కన ట్రాక్ ల మధ్య పరుగులు తీసింది. ఢిల్లీకి చెందిన ఫిట్నెస్ ఇన్ఫ్లుయెన్సర్ వేగంగా వెలుతున్న రైలు పక్కన పరిగెత్తింది. ఈ వీడియోపై నెటిజన్లు భిన్నంగా స్పందించారు, కొంతమంది ఆమె తన ఫిట్నెస్ నిరూపించుకున్న తీరును ప్రశంసించగా, మరికొంతమంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదకరమైన స్టంట్లపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## నిరుపేద కుటుంబానికి అండగా ఉంటాం..!

**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**సుల్తానాబాద్ మున్సిపాలిటీ కి చెందిన బత్తిని మహేష్ గౌడ్ అనే నిరుపేద కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అంతటి సాగర్ బాబు తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మహేష్ గౌడ్ కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో పనిచేయాలి.

**అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**బండ్లగూడ జాగీర మున్సిపల్ కార్పొరేషన్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బోర్డు అధికారులతో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమ సింగ మాట్లాడుతూ..... ఓ ఆర్ ఆర పరిధిలో ఉన్న బండ్లగూడ జాగిర్, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ జంపల్లి ఆదిపట్ల మీర్పేట్ పెద్ద అంబర్పేట్ తుర్కయంజాల అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ వాటర్ బోర్డు అధికారులతో తాగునీటి సమస్యల తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు, వేసవికాలంలో తాగునీటి సమస్యలను అధిగమించడానికి వార్డు వారి కార్యచరణ చేసుకోవాలని అవసరమైన ప్రాంతాలలో అత్యవసర పరిస్థితులలో ప్రజలకు వాటర ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిధుల విషయంలో కానీ ఇతర సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె స్పష్టం చేశారు. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బోర్డు అధికారుల సమన్వయంతో పనిచేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర బి శరత్చంద్ర వివిధ మున్సిపాలిటీ కమిషనర్లు మున్సిపల్ అధికారులు హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## లయన్స్ క్లబ్,సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య కళాశాలకు దేహదానం..!

**సుల్తానాబాద్ ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**

సుల్తానాబాద్ లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన(95) సంవత్సరాల వయసు గల జీగురు ఓదెలు అనే వ్యక్తి వృద్ధాప్య కారణంగా మరణించడంతో అతని కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మృతదేహాన్ని ప్రతిమ వైద్య కళాశాల, నగునూరు ఆసుపత్రికి దేహ దానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శరీర అవయవ దాన అవగాహన సదస్సులో సదాశయ ఫౌండేషన్,లయన్స్ క్లబ్ ప్రతినిదులు మాట్లాడుతూ శరీరం మట్టిలో వృధాగా కలవకుండా సమాజ హితంతోపాటు వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం మృతదేహాన్ని వైద్య కళాశాలకు స్వచ్ఛందంగా అందజేయడానికి ముందుకు వచ్చిన మృతుని కుటుంబ సభ్యులను అభినందించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వైద్య కళాశాల ప్రతినిధులు మృతదేహం స్వీకరణ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, కోశాధికారి పూసాల సాంబమూర్తి, సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రతినిధులు భీష్మ చారి, క్యాతం మల్లేశంతో పాటు ఆసుపత్రి కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేపల మార్కెట్ ఏర్పాటుచేయాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం

**ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్**


**జమ్మికుంట,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం):**జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న చేపల మార్కెట్ ను పాత మార్కెట్ మార్చాలని జమ్మికుంట కమీషనర్ అయాజ్ కు,ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిళి రాకేష్ ముదిరాజ్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ చేపల మార్కెట్ లో మత్స్యకారులు వేసవికాలం లో ఎండలో చేపలు అమ్మడం ఇబ్బందికరంగా ఉంది అన్నారు.దానివల్ల చేపలు చనిపోవడం జరుగుతుందని తెలిపారు.అలాగే వానాకాలంలో వానలో తడుస్తూ మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారన్నారు.మత్స్యకారులు రోడ్డుపై చేపలు అమ్మడం వల్ల వాహనదారులు ఇబ్బంది పడటం జరుగుతుంది అని మాట్లాడారు.మత్స్యకారులు పాత మార్కెట్ లో రూమ్ ఏర్పాటు చేసి చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని తెలిపారు.



## నీళ్ల కోసం రోడ్డెక్కిన్ కార్మిక కుటుంబాలు.


**రోడ్డు దిగ్బంధం, రోడ్డు పై బైఠాయించి ధర్నా**

**మంచిర్యాల ఎప్రిల్ 16(ప్రజాక్షేత్రం):** తాండూరు మండలం మాదారం టౌన్ షిప్ లో ఎల్లుండి వరకు నీటి సమస్య పరిష్కారం కాకపోతే జి.యం కార్యలయం ముందు వంట వార్పు చేస్తాం అని ప్రకటించిన కార్మిక కుటుంబాలు. బుధవారం రోజు గోలేటి లోని నాలుగు స్తంభాల చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. రెండు రోజుల్లో నీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఎస్ ఓ టు జిఎం రాయమల్లు, సివిల్ డివై జీఎం బాషా సింగరేణి అధికారులు



## అంతటి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి


**నారాయణపురం,ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**సంస్థాన్నారాయణపూర్ మండలకేంద్రానికి చెందిన అంతటి వసంతకీర్తిశేషులు ఇస్తారి గౌడ్ దంపతుల కుమార్తె దివ్య శరత్ బాబు దంపతుల వివాహము శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరగగా వారి వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాలకూర గిరి,బల్లెం రామస్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,రాచకొండ రమేష్ బాబు, దూసరి వెంకటేష్ గౌడ్,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్,చిలివేరు అంజయ్య, గునుగంటి రాజు,ఉప్పల నాగరాజు,అంతటి స్వామి గౌడ్,బత్తుల మల్లయ్య,ఉప్పల నరేష్,పెద్దగోని విష్ణు గౌడ్, విడం సాయి కిషోర్,బాలగోని మల్లేష్ గౌడ్,కొండ నవీన్ గౌడ్, ఈసం శివకుమార్,బానోతు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి విభాగం, యువజన శక్తి చేపట్టిన యాత్రలో పాల్గొన్న చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్

**చౌటుప్పల్,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం):**

ఈ నెల 27వ తేదీన వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభ విజయవంతం కావాలని కోరుతూ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం చేపట్టిన పాదయాత్ర ప్రజల్లో విశేష స్పందన పొందుతోంది.ఈ యాత్రకు సంఘీభావం తెలియజేస్తూ, చౌటుప్పల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాదయాత్ర ఓ యువశక్తి సందేశం.రాష్ట్రం కోసం ,నాయకత్వం కోసం, ప్రజల భవిష్యత్ కోసం యువత చూపుతున్న అంకితభావం అభినందనీయం.కెసిఆర్ నాయకత్వం లో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిది. అందుకే వరంగల్ సభను ఘనంగా జరిపేందుకు ప్రతి కార్యకర్త ఒక్క అడుగు వేయాలి అన్నారు.





## జై భీమ్ యూత్ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్న ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి

- **జై భీమ్ యూత్ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్న ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి**
- **విజేతలకు బహుమతులు ప్రదానం**

**ప్రత్తిపాడు,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం):** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వైసీపీ నేత,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీ కృష్ణంరాజు అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి ముదునూరి మురళి కృష్ణంరాజు హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్లో మొత్తం 26 టీమ్స్ తలపడగా మొదటి విజేతగా నిలిచిన సామర్లకోట టీంను అభినందించి గోల్డ్ మెడల్,షీల్డ్, మరియు రూ.15 వేలు చెక్కును అందచేశారు.ద్వితీయ బహుమతి ఏలేశ్వరం టీంకి రూ.10 వేలు సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి, తృతీయ బహుమతి ధర్మవరం టీంకి రూ.5 వేలు వూభా కృపావరం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని,క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,పోకనాటి వెంకటేశ్వరరావు,జువ్వల దొరబాబు,యాళ్ల యేసు, జువ్వల ముసలయ్య,దడాల అప్పన్నబాబు,వెంటిపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రకృతి వాతావరణం మానసిక ఆనందం ఆరోగ్యం

- సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్
- ఎల్ బి కే షార్ట్ ఫిలిం యాక్షన్ గ్రూప్ రవీందర్ యాదవ్

**శంకర్ పల్లి ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**పకృతి శోభ నీవ్వడమే గాక చూపరులను ఎంతో ఆకట్టుకొని మనసును ఉల్లాసపరుస్తుందని శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నాడు ఎల్ బి కే షార్ట్ ఫిలిం యాక్షన్ గ్రూప్ రవీందర్ యాదవ్ బ్లాక్ బెల్ట్ సిక్స్ డౌన్ ఇండియా బుక్ ఆఫ్ ద రికార్డ్ ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత సభ్యుల ఆధ్వర్యంలో ఏర్వగూడ గ్రామంలోని జంగన్న పంట పొలాల మధ్యన వన భోజనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవనం కలుషితమైన వాతావరణంతో విసుగెత్తిపోతున్న పకృతి ప్రేమికులకుచ్చని పంట పొలాల్లో పక్షులు కనువిందు చేస్తాయని అన్నారు. పూర్వకాలంలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉండేవారని ప్రస్తుతం ఉన్న పకృతి ప్రేమికులు కార్యసాధకులు సమాజానికి ఏదో చేయాలనుకున్న సంకల్పం ఉన్నవాళ్లు ఇలాంటి కార్యక్రమాలు చేస్తే వారికి మంచి ఆలోచనలు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో శివ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి , శ్రీశైలం యాదవ్, మహమ్మద్ గౌస్ బాషా, మహమ్మద్ ఇలియాస్, ఉష, పరమేష్, శివ, భవిత భవ్య భవిత, ధనరాజ్, దత్తు, ముత్యం రాజేష్ గౌడ్, సంజీవ, శివారెడ్డి, పర్వేద రవి, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందంకు సన్మాన కార్యక్రమం


**పాల్గొన్న మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్**

**జమ్మికుంట,ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం):**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను బుధవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,వీణవంక మండలం మాజీ అధ్యక్షులు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా వీణవంక మండలం లో రైతు సోదరుల సౌకర్యార్థం సబ్ మార్కెట్ యార్డ్ తో పాటు నిధుల మంజూరు చేయవలసిందిగా చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను కోరారు. స్పందించిన చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ వీణవంక మండలలో రైతు సోదరుల సౌకర్యార్థం సబ్ మార్కెట్ యార్డ్ నిర్మాణం పాటు నిధుల విషయమై రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వోడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లి సబ్ మార్కెట్ యార్డ్ నిర్మాణం తోపాటు నిధుల మంజూరుకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## అంతటి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**నారాయణపురం,ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన అంతటి వసంతకీర్తిశేషులు ఇస్తారి గౌడ్ దంపతుల కుమార్తె దివ్య శరత్ బాబు దంపతుల వివాహము శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరగగా వారి వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో పాలకూర గిరి,బల్లెం రామస్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,రాచకొండ రమేష్ బాబు, దూసరి వెంకటేష్ గౌడ్,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్,చిలివేరు అంజయ్య, గునుగంటి రాజు,ఉప్పల నాగరాజు,అంతటి స్వామి గౌడ్,బత్తుల మల్లయ్య,ఉప్పల నరేష్,పెద్దగోని విష్ణు గౌడ్, విడం సాయి కిషోర్,బాలగోని మల్లేష్ గౌడ్,కొండ నవీన్ గౌడ్, ఈసం శివకుమార్,బానోతు కిరణ్ పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**వలిగొండ,ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం ):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం ఫీల్డ్ అసిస్టెంట్ ల మండల కమిటీ ఆధ్వర్యంలో, ఐ ఎన్ టి యు సి,ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కి మూడు నెలల పెండింగ్ వేతనాలు,ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు,ఫీల్డ్ అసిస్టెంట్ల ఇతర సమస్యలను తక్షణమే పరిష్కించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశపాక వెంకటేష్, మండల అధ్యక్షుడు కల్కూర్ కిష్టయ్య,పద్మ నాగేష్ , పరశురాం,కుమార్ స్వామి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




# ధరణి స్థానంలోనే భూభారతి

- హక్కు చట్టం భూభారతి హక్కు చట్టంపై రెవెన్యూ అధికారులుఅవగాహన కలిగి ఉండాలి
- ఇందిరమ్మ ఇళ్లకు అర్హులను గుర్తించండి
- తాగునీటికి ఇబ్బందులు రానివ్వద్దు
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ఏప్రిల్ 16 (ప్రజాక్షేత్రం):**ధరణి స్థానంలోని భూభారతి హక్కు చట్టం ప్రవేశపెట్టారని రెవెన్యూ అధికారులు భూభారతి హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు 2025 చట్టంపై తహసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు, ఆర్ ఐ లు, ఇతర రెవెన్యూ సిబ్బందితో పాటు ఇతర అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అందరికీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను వివరించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి హాజరయ్యారు. చట్టంలోని అన్ని నియమాలను చదివి తెలుసుకోవాలని,ఏవైనా సందేహాలు ఉంటే అవగాహన కార్యక్రమంలోనే అడిగి నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా తహసిల్దార్లు చట్టం లోని ప్రతి ఒక్క అంశం పైన అవగాహన సాధించాలన్నారు. ప్రభుత్వం ఈ నూతన చట్టం ద్వారా అనేక భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపించనుందని తెలిపారు. తహసిల్దారు చేసిన మ్యూటేషన్లు, జారీ చేసిన పాస్ పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డిఓకు లేదా కలెక్టర్కు అప్పీలు చేసుకునేలా రెండు అంచల అప్పీలు వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. అదేవిధంగా వారసత్వంగా సంక్రమించే భూముల మ్యూటేషన్ల విషయంలో నోటీసులు జారీ చేయాల్సిన ప్రక్రియపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.భూ భారతి చట్టం 2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అంతేకా కుండా ప్రతి ఒక్క భూకమతానికి యూనిక్ ఐడి భూదార్ ఇవ్వడం గురించి కూడా తెలియజేశారు.

**రైతులకు అవగాహన కార్యక్రమాలు**

భూ భారతి చట్టం 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఏప్రిల్, 17 నుండి మండలాల వారీగా రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి చట్టం పై అవగాహన, అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులను గుర్తించాలి**

వనపర్తి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పైలెట్ గ్రామాలు కాకుండా మండలాల వారీగా అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించే బాధ్యతను అప్పగించాలన్నారు. నిజంగా నిరుపేదలైన వారికే ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో చోటు ఇవ్వాలని ఇందిరమ్మ కమిటీ ఇలా సభ్యులకు తెలియజేయాలన్నారు.

**తాగునీటి ఇబ్బందులు రానివ్వద్దు**

వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్థానికంగా ఉండే నీటి వనరులను సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. సమావేశంలో తహసిల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ ఐ లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణాలు భక్తి సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు.

**విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి ఏప్రిల్ 16( ప్రజాక్షేత్రం):** ఆలయ నిర్మాణాలు, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు, మన సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలుగా చెప్పుకోవచ్చునని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని పాత బజార్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అక్కడే జరుగుతున్న హోమాలను సందర్శించిన ఎమ్మెల్యేకు పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో ప్రజల మధ్యన భక్తి భావం పెరిగి సఖ్యత ఏర్పడుతుందని సమిష్టిగా నిర్వహించుకునే ఈ కార్యక్రమాల వలన పండగ వాతావరణం నెలకొంటుందని ఆయన పేర్కొన్నారు. ఆలయ నిర్మాణంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి రూ.3లక్షల 50 వేల రూపాయల" ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు శాలువాలతో సన్మానం చేశారు కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో స్కూల్ పిల్లలపై విషప్రయోగం.. 30 మంది పిల్లలకు తప్పిన పెనుముప్పు

**ఆదిలాబాద్ ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**
ఆదిలాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ఇచ్చోడ మండలం ధర్మపురిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విష ప్రయోగం జరిగింది. విద్యార్థులు తాగే నీటి ట్యాంక్‌లో దుండగులు పురుగుల మందు కలిపారు. మధ్యాహ్న భోజన సామగ్రిపై కూడా పురుగుల మందులు చల్లారు. బుధవారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పాఠశాలకు వరుసగా మూడు రోజులు సెలవులు ఉండటంతో పాఠశాలలోని వంట గదికి సిబ్బంది తాళాలు వేసుకుని వెళ్లారు. సెలవుల అనంతరం పాఠశాలకు వచ్చిన సిబ్బంది వంట చేసేందుకు పాత్రలు కడిగే సమయంలో దుర్వాసన, నురగలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పాఠశాల హెడ్ మాస్టర్, సిబ్బంది చుట్టుపక్కల చూడగా పురుగుల మందు డబ్బా కనిపించింది. అలాగే తాగు నీటి ట్యాంక్‌లోనూ పురుగుల మందు కలిపినట్లుగా సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది.. విద్యార్థులను తాగునీటి కుళాయిల వైపు వెళ్లకుండా చూశారు. మధ్యాహ్న భోజనం వండలేదు. ఈ ఘటనపై ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సరైన సమయానికి పాఠశాల సిబ్బంది గుర్తించి మధ్యాహ్న భోజనం వండకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ధర్మపురి పాఠశాలలో దాదాపు 30 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా విష ప్రయోగం నుంచి బయటపడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా, ఈ ఘటనపై పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు మండిపడుతున్నారు. అసలు స్కూల్ పిల్లలపై విష ప్రయోగం చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని.. చిన్న పిల్లలు ఏం పాపం చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




## పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌ను విచారిస్తున్న ఈడీ

**హైదరాబాద్ ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):** గొర్రెల పంపిణీ స్కాము కేసులో విచారణను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వేగవంతం చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణి జరిగింది. అయితే ఈ స్కీంలో రూ. 700 కోట్ల అవినీతి జరిగిందని ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో పలువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపింది. ఏసీబీ కేసు ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసిన ఈడీ అధికారులు బుధవారం పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌ను విచారిస్తోంది. ఇప్పటికే గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను ఈడీ అధికారులు తెప్పించుకున్నారు. వాటి ఆధారంగా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావును విచారిస్తున్నారు. గొర్రెల స్కాంలో దళారులు మొయినుద్దీన్, ఈక్రముద్దీన్‌పై అధికారులు అరా తీస్తున్నారు. గొర్రెల స్కీం మొదలు పంపిణీ, యూనిట్ల సేకరణ వీటన్నిటిపై ఈడీ అధికారులు అరా తీస్తున్నారు. అలాగే ప్రభుత్వ నిధుల చెల్లింపునకు సంబంధించిన వివరాలపై కూడా అధికారులు విచారిస్తున్నారు.





## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం):**
మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు, రమేష్ యాదవ్, శ్రీనివాసరెడ్డి, బాల్ చంద్రయ్య, సాక వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య గౌడ్, సత్య రెడ్డి, అమ్మపల్లి వెంకటేశ్వర రెడ్డి, గట్టు యాదవ్, బాలు, మహిళా సమాఖ్య అధికారులు సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి కోసం తండ్రికి తల కొరివి పెట్టని కొడుకు

**తండ్రికి దహన సంస్కారాలు చేసేందుకు ముందుకొచ్చిన చిన్న కూతురు**

**మహబూబ్నగర్ ఏప్రిల్ 16(ప్రజాక్షేత్రం ):**నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతన్‌పల్లికి చెందిన మాణిక్యరావు (80) తన జీవితం అంతా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించారు. సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ డిపార్ట్మెంట్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసి, పిల్లల పెళ్లిళ్లు చేశాడు. భార్యను కోల్పోయిన అనంతరం, మిగిలిన జీవి తాన్ని తన పిల్లల మధ్య సంతృప్తిగా గడపాలని కోరుకున్నాడు. తనకు ఉన్న ఆస్తిలో కొడుకు గిరీష్‌కు 15 ఎకరాల వ్యవసాయ భూమి ని, రూ.60 లక్షల నగదును ఇచ్చాడు. అయితే, మహబూబ్ నగర్‌లో ఉన్న ఇంటిని మాత్రం తన ఇద్దరు కుమార్తెల పేరుపై రిజిస్టర్ చేశాడు. అనారోగ్యంతో బాధపడుతూ మంగళ వారం అర్ధరాత్రి మాణిక్య రావు తుదిశ్వాస విడిచారు. విషయం తెలిసిన వెంటనే కుమార్తెలు హైదరాబాద్‌లో ఉన్న తమ అన్నయ్య గిరీష్‌కు సమాచారం ఇచ్చారు. కానీ అతడు తండ్రి అంత్యక్రియలకు రావడానికి నిరాకరించాడు. కారణం.. ఆ ఇల్లు తనకు ఇవ్వలేదన్న కోపం. ఇంటిని నాకు ఇవ్వలేదు కదా, అంత్యక్రియలకు రాను అంటూ తేల్చి చెప్పాడట. కుమార్తెలు తండ్రికి తలకొరివి పెట్టేందుకు తనయులుగా ముందుకు వచ్చారు. వారు అన్నయ్యను మనసు మార్చుకునేలా ప్రయత్నిం చినా, అతడు మొండిగా వ్యవహరించాడు. ఈ నేపథ్యంలో సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు బృందంగా వచ్చి, మీరు నిర్వహించకపోతే, మేమే మాణిక్యరావు కి అంత్యక్రి యలు నిర్వహిస్తాం అని స్పష్టం చేశారు. బంధువులు, మిత్రులు కలిసి తండ్రి పట్ల నిజమైన గౌరవం చాటుతూ తుదిచర్యలు చేపట్టారు. చిన్న కూతురు రాజనందిని తండ్రి అంతిమయాత్రకు ముందుగా నడిచింది. తండ్రి చివరి ప్రయాణంలో కొడుకు లేకపోయినప్పటికీ, కన్న కుమార్తెల ప్రేమ అండగా నిలిచింది. ఇటు గ్రామస్థులు, బంధు వులు మాత్రం తండ్రి కంటే ఆస్తికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన గిరీష్ తీరుపై తీవ్రంగా విమర్శిస్తున్నారు. "తండ్రికి కడసారి చూపు చూపేందుకు కూడా హాజరు కాకపోవడం మానవత్వం పట్ల చీకటి మచ్చఅంటూ ప్రతి ఒక్కరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# యువ హీరోతో నిధి అగర్వాల్ పెళ్లి..?

ఇదేనిజం సినిమా :
ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అందంతోపాటు అభినయం కలిసి ఉన్న హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. ఆమె హిందీ సినిమా రంగం ద్వారా వినోద పరిశ్రమలోకి వచ్చినప్పటికీ.. దక్షిణాది సినీ పరిశ్రమ ప్రేక్షకులకే ఎక్కువగా చేరువ అయ్యారు. అయితే ఈశ్వరన్ సినిమాలో కలిసి నటించిన తర్వాత నుంచి నిధి, శింబు మధ్య రిలేషన్‌షిప్ ఉందని రూమర్లు వచ్చాయి. వారిద్దరి మధ్య బంధం మరో మెట్టు ఎక్కింది. వారిద్దరు త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారు అనే పుకార్లు చక్కర్లు కొట్టాయి.ఈ విషయం పైన నిధి అగర్వాల్ స్పందిస్తూ హీరో శింబుతో వివాహం గురించి వస్తున్న వార్తలను ఖండించారు. ప్రస్తుతం నేను సింగిల్‌గానే ఉన్నాను. ప్రస్తుతం నా ఫోకసంతా రాబోయే సినిమాలపైనే. నా ముందుకు మంచి కథలు, డిఫరెంట్ పాత్రలు వస్తున్నాయి. అందుకు నేను చాలా హ్యాపీగా ఉన్నాను. ప్రస్తుతానికి నేను కెరీర్ మీదే దృష్టిపెట్టాను అని నిధి తెలిపారు. ఈ క్రమంలో తాజాగా తన కొడుకు ప్రేమ వివాహం చేసుకోబోతున్నారు అని శింబు తండ్రి చెప్పడంతో నిధి, శింబు పెళ్లి మరోసారి తెరపైకి వచ్చింది.

# అగ్ర హీరోతో KGF 3 మరీ యష్.. ?

స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కన్నడ స్టార్ యష్ కాంబినేషన్లో వచ్చిన సెన్సేషనల్ మూవీ కేజీఎఫ్ గురించి అందరికీ తెలిసిందే. పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చి ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది ఈ చిత్రం. ఎస్ ఎస్ రాజమౌళి వంటి దర్శక ధీరులకే షాక్ ఇచ్చేలా ప్రశాంత్ నీల్ ఈ ప్రాజెక్టును ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. కేజీఎఫ్ ఛాప్టర్ 1 చిత్రంతో బాక్సాఫీస్ వద్ద 250 కోట్లు కొల్లగొట్టారు. అంతేకాదు తన డైరెక్షన్ తోను ప్రశాంత్ నీల్ ఇండియా వైడ్ గా స్టార్ డమ్ దక్కించుకున్నారు. ప్రస్తుతం భారీ ప్రాజెక్టులను డీల్ చేస్తున్నారు. కేజీఎఫ్ ఛాప్టర్ 2 భారీ బ్లాక్ బస్టర్ కావడంతో కేజీఎఫ్ ఛాప్టర్ 3 పై ప్రేక్షకులకు మరింతగా అంచనాలు పెరిగిపోయాయి. అసలు కేజీఎఫ్ ఛాప్టర్ 3 ఎప్పుడు స్టార్ట్ అవుతుందా అని ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అయితే కేజీఎఫ్ ఛాప్టర్ 3 లో యష్ ఉంటారా లేరా అనేది సందిగ్ధంగా మారింది. ఈ క్రమంలో ప్రస్తుతం అగ్ర హీరో పేరు గట్టిగా వినిపిస్తోంది.కేజీఎఫ్ ఛాప్టర్ 3లో తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ ఉండబోతున్నారని టాక్ నడుస్తోంది. అజిత్ కుమార్ అభిమాన సంఘం అధ్యక్షుడు ఒకరు కేజీఎఫ్ ఛాప్టర్ 3 లో తమ హీరో ఫిక్స్ అయ్యారని ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. దీంతో కేజీఎఫ్ ఛాప్టర్ 3 లో యష్ ఉంటారా లేదా అనేది ఒక ప్రశ్న అయితే, మరోవైపు యష్ తో పాటు అజిత్ కుమార్ ను కూడా ప్రశాంత్ నీల్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగం చేస్తారని అంటున్నారు



## నిర్మాతలకు లీగల్ నోటీసులు పంపిన ఇళయరాజా..!

లెజెండరీ సంగీత దర్శకుడు ఇళయరాజా మరోసారి తాజాగా లీగల్ నోటీసులను తయారు చేయించారు. అల్లు అర్జున్ తో 'పుష్ప' చిత్రాన్ని నిర్మించిన చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ కు లీగల్ నోటీసులను పంపించారు. టాలీవుడ్ లో అగ్ర చిత్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రీ మూవీ మేకర్స్ వారు తాజాగా 'గుడ్ బ్యాడ్ అగ్లీ' అనే చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించారు. తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ ప్రధాన పాత్రలో పోషించగా.. స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ ఫీమేల్ లీడ్ లో నటించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 10న గ్రాండ్ గా విడుదలైంది. తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఏకకాలంలోనే పెద్ద ఎత్తున విడులైంది. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద కూడా జోరుగా వసూళ్లు రాబడుతోంది. అయితే..తన అనుమతి లేకుండా తాను కంపోజ్ చేసిన పాటలను వాడినందుకు నష్టపరిహారంగా రూ.5కోట్లు ఇవ్వాలని గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీని నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్‌ని ఇళయరాజా డిమాండ్ చేశారు. అలాగే, మేకర్స్ నుంచి తనకు రాతపూర్వత క్షమాపణ కావాలని కూడా పేర్కొన్నారు. ఒకవేళ తక్షణమే ఆ మూవీ నుంచి ఆ పాటలను తొలగించకపోతే లీగల్ యాక్షన్ తీసుకుంటానని ఇళయరాజా హెచ్చరించారు. ఈ నోటీసులపై మైత్రీ మూవీ మేకర్స్ ఎలా స్పందిస్తుందో చూడాలి.



## టాక్సిక్ షూట్‌లో నయన్



పాతిండియన్ లేడీ సూపర్ స్టార్ నయనతార నా స్టాప్ గా తన చిత్రాల షూట్ లో పాల్గొంటోంది. ఇటీవలే 'డియర్ స్టూడెంట్స్' మూవీని పూర్తి చేసుకున్న నయనతార ఇప్పుడు యశ్ ప్రతిష్ఠాత్మ చిత్రం 'టాక్సిక్ : ఏ ఫెయిరీ డేల్ ఫర్ గ్రోన్స్ అప్స్' షూటింగ్ కోసం ముంబై చేరింది. గత యేడాదిలో 'టాక్సిక్' మూవీ షూటింగ్ మొదలైంది. నయనత కూడా ఆ షూట్ లో పాల్గొంది. నయనతారతో పాట 'టాక్సిక్' మూవీలో కియారా అద్వానీ, డారిల్ డిసెల్వా, అక్షయ్ ఓబెరాయ్ కీలక పాత్రలు చేస్తున్నారు. ఈ సినిమాను కన్నడ, ఇంగ్లీష్ భాష గీతు మోహన్ దాస్ తెరకెక్కిస్తోంది. వచ్చే యేడాది మార్చి 19న ప్రధాన భారతీయ భాషల్లో మూవీని రిలీజ్ చేయబోతున్నారు. యశ్ తో కలిసి ఈ సిని వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్నాడు. 'టాక్సిక్' తాజా షెడ్యూల్ షూటింగ్ ముంబై, గోవా, బెంగళూరులో జరుగబోతోంది. కొన్నేళ్ళ క్రితం జరిగిన కొన్ని నిజ సంఘటన ఆధారంగా గోవాలో డ్రగ్స్ రాకెట్ నేపథ్యంలో 'టాక్సిక్' తెరకెక్కుతోంది. 'టాక్సిక్', 'డియర్ స్టూడెంట్స్' చిత్రాలతో పాటు నయనతార 'మన్నంగట్టి', 'మూకుతి అమ్మన్ 2' తదితర సినిమాలలో నటిస్తోంది.

## నేను వాళ్లను జడ్జ్ చేయను

విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందించనున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. పూరి ఫామ్‌లో లేరని ఆయన స్క్రిప్ట్‌ను ఎందుకు ఎంచుకున్నారంటూ విజయ్ సేతుపతిని ట్యాగ్ చేస్తూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా దీనిపై ఈ హీరో స్పందించారు. దీనికి తనదైన శైలిలో సమాధానమిచ్చారు. పూరి జగన్నాథ్‌తో తాను చేయనున్న సినిమా షూటింగ్ జూన్‌లో ప్రారంభం అవుతుందన్నారు. గతంలో వారు చేసిన సినిమాల ఫలితాల ఆధారంగా దర్శకులను జడ్జ్ చేయను. స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తాని చెప్పారు. పూరి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అందుకే అంగీకరించాను. ఇలాంటి కథ ఇప్పటివరకూ చేయలేదు. నేను ఎప్పుడూ కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తాను. గతంలో



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330